

# మంచి శ్రోతలు పాటించే ఐదు విషయాలు

రక్షకుడు చేయునట్లుగా ఇతరుల యొక్క ఆత్మీయ మరియు భౌతిక అవసరతలను తీర్చుటకు ఎలా సహాయపడాలో తెలుసుకొనుటకు శ్రద్ధగా వినడం మీకు సహాయపడును.

పన్నెండు మంది అపోస్తలుల కూటమిలోని ఎల్డర్ జెఫ్రీ ఆర్. హాల్లాండ్ ఈ విధంగా అన్నారు, "బహుశా, చెప్పడం కంటే వినడం మరింత ముఖ్యమైనది. . . . మనం ప్రేమతో విన్న యెడల, ఏమి చెప్పాలోనని ఆశ్చర్యపడనవసరం లేదు. ఆ విషయం మనకు —పరిశుద్ధాత్మ అనుగ్రహించును.[1]

వినడం మనం నేర్చుకోగల ఒక నైపుణ్యము. వినుట ఇతరుల కొరకు మన ప్రేమను చూపును బలమైన అనుబంధాలు పెంపొందించుకోడానికి వినడం సహాయపడును. మరియు ఇతరుల అవసరాలు అర్థం చేసుకొనుటకు సహాయపడు విచక్షణావరమును అనుగ్రహించు పరిశుద్ధాత్మను ఆహ్వానించును.[2] ఏ విధంగా వింటామో అది పెంపొందించుకోడానికి ఇక్కడ ఐదు మార్గాలు ఉన్నాయి.

1. వారికి సమయం ఇవ్వండి.

చాలామందికి తమ ఆలోచనలను సేకరించుటకు సమయం కావాలి. మాట్లాడడానికి ముందు, మరియు వారు మాట్లాడిన తరువాత కూడా వారికి ఆలోచించుకోడానికి సమయం ఇవ్వండి (యాకోబు 1:19 చూడండి). వారు మాట్లాడటం ముగించినంత మాత్రాన వారు చెప్ప వలసినదంతా చెప్పారని అర్థం కాదు. మౌనం వహిస్తే భయపడవద్దు. (యోబు 2:11 – 3:1 మరియు ఆల్మా 18:14 – 16 చూడండి).

2. ఆసక్తి చూపండి.

ఇతరులు చెప్పేమాటల కంటే మనము వేగంగా ఆలోచిస్తాము. వారికంటే ముందుగా వారి ముగింపును మీరే చెప్పాలనీ లేక, వారు చెప్పబోయే ముగింపుపై మీ ఉద్దేశమును చెప్పాలనీ కలిగే శోధనను అణచుకొనవలెను (సామెతలు 18:13 చూడండి). బదులుగా, అర్థం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో వినండి. అధిక అవగాహన ద్వారా తెలియజేయబడినది కనుక మీ జవాబు మరింత బాగుగా ఉండును.

3. వివరించండి

మీకు సరిగా అర్థం కాని సంగతులను వివరంగా తెలుసుకోడానికి ప్రశ్నలు వేయడానికి భయపడవద్దు (మార్కు 9:32 చూడండి) స్పష్టపరచుట అపార్థాలను తగ్గించును మరియు చెప్పబడిన దానియందు మీ ఆసక్తిను చూపును.

4. అవలోకించండి

మీరు విన్న దానిని మరియు ఇతరులు భావించిన దానిని మీరే విధంగా గ్రహించారో వ్యాఖ్యానించుము. ఇది మీరు వారిని సరిగా అర్థం చేసుకున్నారని తెలుసుకొనటానికి వారికి సహాయపడును మరియు స్పష్టపరచుటకు వారికి అవకాశమిచ్చును.

5. ఉమ్మడి ఆలోచనను కనుగొనవలెను.

చెప్పబడిన ప్రతి విషయంతోనూ మీరు ఏకీభవించక పోవచ్చు, కాని, సాధ్యమైనంతవరకు ఆత్మవంచన లేకుండా వారి భావాలను అంగీకరించండి. ఎదుటి వ్యక్తిలోని చింతను, వ్యతిరేకతను తగ్గించడానికి, మీ సహృదయత తోడ్పడుతుంది. (మత్తయి 5:25 చూడండి).

"ఒకరి నుండి మరియొకరు వినడం నేర్చుకొనవలెను, మరియు నేర్చుకొనడానికి వినవలెను." అని అధ్యక్షుడు రస్సెల్ ఎం. నెల్సన్ ఉపదేశించారు,[3] ఇతరులను గూర్చి తెలుసుకోవాలనే ఉద్దేశముతో మీరు విన్నప్పుడు, మీ చుట్టూనున్న వారి అవసరాలను గూర్చి మరింత బాగుగా అర్థం చేసుకోగల స్థానంలో ఉండగలరు, మరియు రక్షకుని మాదిరిగా వారి సంరక్షణ కొరకు ప్రేరణ పొందగలరు.

వినుట ప్రేమించుట

వినడంలో గల శక్తిని ఎల్డర్ హాల్లాండ్ చెప్పిన ఒక కథ చిత్రీకరిస్తుంది:

"నా స్నేహితుడు ట్రాయ్ రస్సెల్ తన ట్రక్కును గారేజీ లోనుండి నెమ్మదిగా వెనుకకు **నడిపించాడు**. . . . . ఆ ట్రక్కు వెనుక చక్రం దేని మీదో ఎక్కి, దొర్లినట్లు అనిపించింది. అతడు వెంటనే క్రిందికి దిగి తన తొమ్మిది సంవత్సరాల ప్రశస్తమైన కుమారుడు, ఆస్టిన్ కాలిబాటపై బోర్లగా పడిఉన్నాడు. . . . ఆస్టిన్ చనిపోయాడు.

"నిద్రపోలేక, మనశ్శాంతి లభించక, ట్రాయ్ ఓదార్పు పొందలేకపోయాడు. . . . కాని అటువంటి భరించలేని వేదనలోనికి . . . జాన్ మాన్నింగ్ వచ్చాడు. . . .

"జాన్ మరియు అతని యువ సహచరుడు ఏ సమయంలో రస్సెల్ గృహాన్నిదర్శించారో నాకు ఖచ్చితంగా తెలియదు . . . . గత వసంతంలో సోదరుడు మాన్నింగ్ ట్రాయ్ రస్సెల్‌ను వాహన దుర్ఘటన స్థలమును చేరుకుని, అతడు చిన్న ఆస్టిన్ ఎత్తుకున్నట్లుగా అతనిని లేవనెత్తాడు. సువార్తలో సహోదరుని మాదిరిగా జాన్ యాజకత్వపు బాధ్యతను, ట్రాయ్ రస్సెల్‌ను సంరక్షణను వహించాడు. అతడు ఇలా చెప్పుట ద్వారా, ప్రారంభించాడు, "ట్రాయ్, నీవు లేచి నిలబడాలని ఆస్టిన్ కోరుతున్నాడు— నువ్వు బాస్కెట్ బాల్ ఆట మైదానానికి కూడా వెళ్ళాలి, అందుచేత నేను ప్రతీ ఉదయము 5:15 గంటలకు. ఇక్కడుంటాను. సిద్ధముగా ఉండుము. . . .'

"నాకు వెళ్ళాలనిపించ లేదు. ఎందుకంటే నేను ఎప్పుడూ ఆస్టిన్‌ను నాతోపాటు తీసుకొనివెళ్ళే వాడిని.... కానీ, జాన్ పట్టుబట్టాడు, కనుక నేను వెళ్లానని, ట్రాయ్ తరువాత నాతో చెప్పాడు. మేమిద్దరం ఆ మొదటి రోజునుండి అన్యోన్యంగా మాట్లాడుకునేవారము. నేనే మాట్లాడేవాడిని, జాన్ వినేవాడు... ప్రారంభంలో కొంచెం కష్టంగానే ఉండేది. కాని కాలక్రమేణా గ్రహించాను చివరికి నా జీవితంలో సూర్యుడు తిరిగి ఉదయించే వరకు, నన్ను ప్రేమించి, నా సంభాషణ వినే [జాన్ మాన్నింగ్] రూపంలో నా శక్తి నాకు లభించిందని. [4]

వివరణలు

1. జెఫ్రీ ఆర్. హాల్లాండ్, " నాకు సాక్షులు" లియహోన, జులై 2001, 16.
2. David A. Bednar, in "Panel Discussion" (Worldwide leadership training meeting, Nov. 2010), చూడుము. broadcasts.lds.org.
3. రస్సెల్ ఎం. నెల్సన్, "నేర్చుకొనుటకు వినండి." ఎన్ సైన్ మే 1991, 23.
4. జెఫ్రీ ఆర్. హాల్లాండ్, "సంఘమునకు రాయబారులు." లియహోన, నవంబరు 2016, 62, 67.

రక్షకుని మాదిరిగా పరిచర్య చేయుట

యేసు యెరికోను విడిచి వెళ్ళుచుండగా, ఇద్దరు గుడ్డివారు , "ప్రభువా, మమ్ము కరుణింపుమని," కేక వేసిరి.

"యేసు నిలిచి, వారిని పిలిచి, "నేను మీకేమి చేయగోరుచున్నారని?" వారినడిగెను.

"ప్రభువా, మా కన్నులు తెరవవలెనని" వారాయనతో అనిరి.

"కాబట్టి యేసు వారిపై కనికరపడి, వారి కన్నులు ముట్టెను: వెంటనే వారి దృష్టిపొంది, ఆయన వెంట వెళ్ళిరి" (మత్తయి 20:30, 32 –34).

రక్షకుడు విన్న విధానము నుండి మనము ఏమి నేర్చుకొనగలము?

ఆచరణకు ఆహ్వానం

మీరు ఈ సూత్రాలను ఉపయోగించి ఏ విధంగా పరిచర్య చేయ గలరో ఆలోచించండి. మీ పరిచర్యను పొందు, వారి అవసరాలేమిటో వారిని అడగండి. వారు చెప్పే జవాబు వినండి మరియు మీ మనసుకు స్ఫురించే పరిశుద్ధాత్మ ప్రేరేపణను వినండి. విన్న దానిని ఆచరణలో పెట్టండి.

పరస్పర సంరక్షణ నేర్చుకొనుటకు సహాయపడవలెనని

పరిచర్య సూత్రాలు ఉద్దేశించబడినవి —కేవలం ఒక సందేశంలా పంచుకోడానికి కాదు. మన సేవ పొందే వారిని గూర్చి మనం తెలుసుకొనేకొలది, వారికి అవసరమైన సంరక్షణ, ఆదరణకు అదనంగా వారికి ఎటువంటి సందేశం అవసరమో కూడా పరిశుద్ధాత్మ మనకు స్ఫురింపచేయును

© 2018 by Intellectual Reserve, Inc. All rights reserved. Printed in USA. ఆంగ్ల ఆమోదము: 6/17. అనువాద ఆమోదము: 6/17. యొక్క అనువాదము *Ministering Principles*, June 2018. Telugu. 15055 421